ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు, స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు, విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100, షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. పోలీసుల గురించి ప్రజల అభిప్రాయాలను సేకరించడం కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రారంభించిన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ని జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి పిటిషన్, ఎఫ్ఐఆర్, ఇ-చలాన్ మరియు పాస్‌పోర్ట్ ధృవీకరణ మరియు పోలీస్ స్టేషన్ కి వెళ్ళినప్పుడు పోలీసు అధికారుల, సిబ్బంది ప్రతిస్పందన మరియు ప్రవర్తనపై ప్రజలు, బాదితులు సద్వినియోగం చేసుకోని పోలీస్ సేవలపై సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.

అర్హుల గుర్తింపు సర్వే పకడ్బందీగా చేయాలి

పొరపాట్లు జరగకుండా బాధ్యతాయుతంగా నిర్వహించాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో సర్వే ఆకస్మిక తనిఖీ

వాయిస్ టుడే ప్రతినిధి, ఇల్లంతకుంట, 17 జనవరి: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్న పథకాలకు అర్హుల గుర్తింపు కోసం సర్వేను పకడ్బందీగా చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో పాటు జంగారెడ్డి పల్లె, అనంతారంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్లకు స్వయంగా వెళ్లి పరిశీలించి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతు భరోసా పథకం పంపిణీ కోసం కొనసాగుతున్న సర్వేను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీ చేసేందుకు ఇప్పటికే కార్యాచరణ, ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఆయా పథకాలు సంబంధించి గ్రామాల్లో సర్వేను పొరపాట్లు జరగకుండా బాధ్యతాయుతంగా పకడ్బందీగా చేయాలని అర్హులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు.

పి హెచ్ సి తనిఖీ: ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పి హెచ్ సి ని కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. నూతన దవాఖాన నిర్మించే దాకా ప్రజలకు ఇబ్బంది కలగకుండా వైద్య సేవలను స్థానిక పల్లె దవాఖానలో అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, ఎంపీడీఓ శశి కళ, తహసిల్దార్ ఫరూఖీద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ

- భారత్ జిల్లా నూతనంగా కొత్త కమిటీ ఎన్నిక

(వాయిస్ టుడే) నిర్మల్ జిల్లా ప్రతినిధి : ఈరోజు నిర్మల్ కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ భారత్ లో వివిధ యువకులు సభ్యత్వం తీసుకొని సమాచార హక్కు చట్టంలో తెలంగాణ స్టేట్ ఆక్టివిటీ ప్రెసిడెంట్ సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో చేర్పించడం జరిగింది ఈ చట్టం వల్ల బడుగు బలహీన వర్గాలకు ఆయుధమని చెప్పవచ్చు ఈ చట్టం వల్ల వాస్తవాలను బయటకి తీయవచ్చు అని అన్నారు ప్రతి పౌరుడు ఈ చట్టం గురించి తెలుసుకోవాలని అన్నారు సమాచారమనేది ప్రతి ఒక్కరికి అవసరమని అన్నారు సమాచారం హక్కు చట్టం వలన పూర్తిగా సమాచారం తెలుసుకోవచ్చని అన్నారు చాలామంది యువకులు ప్రాథమిక సభ్యత్వం తీసుకొని తమ సంఘంలో చేరడం తో అభినందనలు తెలపడం జరిగింది అన్నారు నూతన జిల్లా జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ కుమార్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ మూసెబ్, వైస్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ, సోఫీ మహమ్మద్ ఇలియాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాదిక్, సెక్రటరీ సయ్యద్ హుజూర్, సోఫీ మహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ ఆకిఫ్, ఆర్గనైజర్ సెక్రెటరీ అబ్దుల్ రవూఫ్, జిల్లా సెక్రెటరీ సయ్యద్ హర్షద్ అహ్మద్, నిర్మల్ డివిజన్ బాడీ, నిర్మల్ డివిజన్ ప్రెసిడెంట్ జహీర్ అహ్మద్, డివిజన్ సెక్రెటరీ సూఫీ అబ్దుల్ వహీద్, డివిజన్ ఆర్గనైజ్ సెక్రెటరీ సోఫీ మహమ్మద్ అబ్దుల్ షాకీర్ లను ఎన్నుకున్నారు.

పాత రేషన్ కార్డులు తొలగించ

జనవరి 26నుండి కొత్త రేషన్ కార్డులు ఇస్తాం: మంత్రి పొన్నం

వాయిస్ టుడే ప్రతినిధి (హుస్నాబాద్ నియోజకవర్గం)జనవరి 17:హుస్నాబాద్ నియోజకవర్గం ఇందుర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ పులి వీరవ్వ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తధనంతరంవిలేకరులతో మంత్రి మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల గురించి వివరంగా ప్రెస్ మీట్ లో అర్హులు అయిన వారికి ప్రభుత్వం జనవరి 26వ తారీకు రోజున కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పడం జరిగినది. పది సంవత్సరాల నుండి పేద మధ్యతరగతి కుటుంబాలకు గత ప్రభుత్వం ఇప్పటివరకు మంజూరు చేయక ఇబ్బందులకు గురి చేయడం జరిగినది కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన సంవత్సరంలోనే కొత్త రేషన్ కార్డులు అర్హులైన ప్రతి కుటుంబానికి అందజేయబోతున్నామనీ మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించి చెప్పడం జరిగింది. ప్రతిపక్షాలు ప్రతి ఒక్క విషయాన్ని పక్కతో వ పట్టిస్తూ ప్రజలకు లేనిపోని అబద్ధాలు సృష్టిస్తూ ప్రభుత్వం మీద లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని వాటిని నమ్మవద్దని ప్రజా ప్రభుత్వం ఎప్పుడు ప్రజల కు మంచి చేయుట గురించి ముందు ఉంటదని ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మవద్దని పొన్నం తెలియజేశారు. మంత్రి వెంటహుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు హుస్నాబాద్ నియోజకవర్గం గౌడ సంఘము గౌరవ అధ్యక్షులు బుర్ర పర్శరాములు గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత పై వాహనదారులకు అవగాహన

రామకృష్ణాపూర్ జనవరి 17 (వాయిస్ టుడే): వాహనదారులు రోడ్డు పై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఎస్సై జి.రాజశేఖర్ అన్నారు.శుక్రవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కురుమ పల్లి స్టేజ్ వద్ద వాహనదారులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు దాటే సమయంలో జీబ్రా క్రాసింగ్ గుర్తులు ఉన్నచోట రోడ్డు దాటాలని వాహనదారులకు సూచించారు. రోడ్డుపై యువకులు బైక్ రైసింగ్, ఫోటోషూట్, బర్త్డే కార్యక్రమం లాంటివి చేస్తూ ప్రమాదాలకు గురవుతూ విలువైన ప్రాణాలు కోల్పోలుతున్నారని,ఎవరైనా రోడ్లపై అలాంటి పనులు చేస్తూ కనబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ జంగు ,కానిస్టేబుల్ సునీల్, వెంకటేశ్వర్లు,, సంజీవ్, సమ్మయ్య వాహనదారులు పాల్గొన్నారు.

నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి రెడ్డి

(వాయిస్ టుడే) నిర్మల్ జిల్లా ప్రతినిధి : దిలావర్ పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో రూ. 20లక్షల MGNREGS నిధుల ద్వార నూతన సీసీ రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, సత్యం చంద్రకాంత్, రాజేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి జైపాల్ రెడ్డి జయంతి

(వాయిస్ టుడే) నిర్మల్ జిల్లా ప్రతినిధి : సారంగపూర్ మండల కేంద్రంలో గురువారం ఉదయం మాజీ మంత్రి జైపాల్ రెడ్డి గారి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు గారు జైపాల్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ జైపాల్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు.పార్లమెంట్ విలువలను కాపాడి, ఉత్తమ పార్లమెంటేరియన్ గా నిలిచి, తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన దివంగత మహానేత, కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీ జైపాల్ రెడ్డి గారిని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాదీ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి ,మాజీ జెడ్ పి టి సి పతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి ,పోతరెడ్డి , మాజీ జెడ్పిటిసి రొడ్డమారుతి,దశరథ్ రాజేశ్వర్ ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల మర్యాద దినోత్సవలు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి17: జగిత్యాల్ జిల్లా మెటుపల్లి బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు మర్యాద దినోత్సవం పురస్కరించుకొని బస్టాండ్ నందు ప్రయాణికులను మెట్పల్లి డిపో మేనేజర్ దేవరాజు ఫ్లవర్స్ మరియు స్వీట్స్ ఇస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన అందే ఎల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబ సభ్యులను సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి శుక్రవారం పరామర్శించారు. అధైర్యపడొద్దు.. అండగా ఉంటామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. వారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలగందుల నర్సింలు, తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పుట్టినరోజు వేడుకలు

వాయిస్ టుడే/ మాదాపురం గ్రామానికి చెందిన చిన్ననాటి ఫ్రెండ్స్ యూత్ వాళ్లు ఆఫీస్ వాళ్లు తీన్మార్ మల్లన్నకు పూలమాలతోసత్కరించి బహుమతులు అందజే సారు. మల్లన్న తన చిన్న కూతురు బర్త్ డే కూడా ఇదే రోజు కావడంతో తనది కూతురుది ఘనంగా జరుపుకున్నాడు.

సాగు తాగు నీటిపై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి కడియం శ్రీహరితో కలిసి లింగాల ఘనపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు బీర్ల ఐలయ్య సాగు,తాగు నీటి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జనగామ ఇరిగేషన్ అధికారులు, అదేవిధంగా నవాబుపేట రిజర్వాయర్ ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఆలేరు, గుండాల మండలాలకు ఈ యాసంగి కాలంలో సాగునీరు అదే విధంగా త్రాగునీరుకి, ఇబ్బంది కలగకుండా ఉండాలన్నారు. భూసేకరణలో మిగిలిన పనులు గురించి,.అదేవిధంగా త్వరితగతిన పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే ఎండాకాలం నాటికి ఆలేరు,గుండాల మండలాలకు సాగునీరు అందించాలన్నారు. పెండింగ్ పనులపై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీహరితో త్వరలోనే ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి పనులు పూర్తి చేయుటకు కావలసిన నిధులను మంజూరికే విజ్ఞప్తి చేస్తామన్నారు.

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక సమీక్షా సమావేశం లో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

(వాయిస్ టుడే) నిర్మల్ జిల్లా ప్రతినిధి : నిర్మల్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక - సమీక్షా సమావేశం లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. పంచాయతీరాజ్ మంత్రి దనసరి అనసూయ సీతక్క గారి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, రామారావు పటేల్, అనిల్ జాదవ్, ఎమ్మెల్సీ దండే విఠల్, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, తో పాటు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.